TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు  తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 258 | శనివారం , మే 24 ,2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5





# ఎన్నికలప్పుడే రాజకీయాలు...
# అందరినీ కలుపుకుని పోతా

» కెసిఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి
» నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం
» వారికి పరిహారం న్యాయయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే
» జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

**రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా**

సంగారెడ్డి,మే 23
ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు.

2లో..



## ఏ తప్పూ చేయకుంటే నోటీసు ఇవ్వగానే ఉలుకు ఎందుకు?: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్:
కాళేశ్వరంలో అక్రమాలు తేల్చేందుకే దేశంలోనే పేరు మోసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో కమిషన్ వేశామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

2లో..




## హైదరాబాద్‌లో కోవిడ్ కేసు నమోదు

హైదరాబాద్:
నగరంలో కోవిడ్ కేసు నమోదైంది. కూకట్‌పల్లిలో డాక్టర్‌కు కరోనా పాజిటివ్‌గా తేలింది. వైద్యుడు నాలుగు రోజులుగా జలుబు, దగ్గు, జ్వరంతో బాధ పడుతున్నారు.





## కవిత లేఖ ఓటిటి ఫ్యామిలీ డ్రామా

» కాంగ్రెస్ వదిలిన బాణం అంటూ బండి సెటైర్స్
» కవిత లేఖ డ్రామా వెనక రేవంత్ : రఘునందన రావు

హైదరాబాద్,మే 23:
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖపై ఇప్పటికే రేవంత్ క్యాబినెట్‌లోని పలువురు మంత్రులు స్పందించారు. తాజాగా కవిత లేఖపై బీజేపీ సైతం స్పందించింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన ట్విట్టర్ వేదికగా శుక్రవారం స్పందించారు. కాంగ్రెస్ వదిలిన బాణం అనే శీర్షికతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. డాడీకి రాసిన లేఖ ఒక ఓటీటీ- ఫ్యామిలీ డ్రామాగా మారవచ్చునని ఆయన వ్యంగ్యంగా అన్నారు.

మిగతాద్ది 2 లో



## మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

### సామాజిక సమస్యలపై స్పందించిన అదాల భామలు

హైదరాబాద్,మే23:
72వ మిస్ వరల్డ్ పోటీల్లో కీలక భాగమైన హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్ హైదరాబాద్‌లోని హోటల్ ట్రైడెంట్‌లో అట్టహాసంగా జరిగింది. ఆఫ్రికా, ఆసియా, ఓషియానియా, అమెరికా, కరేబియన్ నుంచి ఐదుగురు చొప్పున మొత్తం ఇరవై మంది అందగత్తెలు సామాజిక సమస్యలపై తమదైన శైలిలో స్పందించారు. తమ వాక్చాతుర్యంతో అందరినీ ఆకట్టు-కున్నారు. ఇక, ఈ పోటీ-ల్లో గెలిచిన వారిని కాంటినెంట్ టాప్ 10కి ఎంపిక చేశారు.

మిగతాది 2లో



2 లో

## వందేళ్లయినా కెసిఆర్ ఫ్యామిలీ అంతా ఒక్కటే

- లేఖను సృష్టించాల్సిన పని రేవంత్‌కు ఎందుకు?
- బిఆర్ఎస్ డ్రామాలో భాగమే కవిత లేఖ: కోమటిరెడ్డి

హైదరాబాద్,మే 23 :
ఆర్టిఫిషియల్ లేఖను కూడా ఎమ్మెల్సీ కవిత సరిగా రాయలేక పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. లేఖకు, ఎమ్మెల్సీ కవితకు సంబంధమే లేదని కోమటిరెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కలిసి కవిత పేరుతో లేఖ రాశారని అన్నారు.

## జూబ్లీహిల్స్‌లో హైడ్రా కూల్చివేతలు..




హైదరాబాద్:
హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. తాజాగా జూబ్లీహిల్స్‌లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు. నాలాను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను అధికారులు నేల మట్టం చేశారు.వివరాల ప్రకారం.. జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ గుడి పక్కన నాలాపైన ఆక్రమణలను హైడ్రా అధికారులు గుర్తించారు. నాలాను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినట్టు హైడ్రా అధికారులు తెలిపారు. దీంతో, రంగంలోకి దిగిన హైడ్రా.. నాలాపై నిర్మించిన నిర్మాణాలను, షెడ్లను కూల్చివేసింది. 500 గజాలకు పైగా స్థలంలో నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. పోలీసుల బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగుతున్నాయి.

## కేసీఆర్ దేవుడు..ఆయన చుట్టూ కొన్ని దయ్యాలున్నాయి - ఎమ్మెల్సీ కవిత



తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపిన ఎమ్మెల్సీ కవితపై లేఖపై ఆమె స్పందించారు.. ఆ లేఖ రాసింది నేను ..అయితే నా తండ్రి, బీఆర్ ఎస్ నేత, మా పార్టీ అధినేతకు రాసిన లేఖ బయటికి రావడం బాధకరమన్నారు. ప్రజలు ఎజెండా,నా వ్యక్తిగత అభిప్రాయం చెప్పలేదు..నా వ్యక్తిగత ఎజెండా ఏమీ లేదన్నారు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. కేసీఆర్ దేవుడు..అయితే ఆయన చుట్టూ కొన్ని దయ్యాలున్నాయి. వాళ్లవల్లే నా లేఖ బయటికి వచ్చింది..అంతర్గతంగా నేను రాసిన లేఖ బయటికు రావడంలో కుట్ర ఉందన్నారు కవిత. నా లేఖే బయటికి వచ్చిందంటే పార్టీలో సామాన్యుల పరిస్థితి ఏంటని కవిత ప్రశ్నించారు. కేసీఆర్ మా నాయకుడు, కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తామన్నారు స్పష్టం చేశారు ఎమ్మెల్సీ కవిత. పార్టీలో లోపాలను సవరించుకుంటేనే భవిష్యత్ ఉంటుందన్నారు. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు వైఫల్యం చెందాయి.. ఆ రెండు పార్టీలకు కేసీఆరే ప్రత్యామ్నాయం అన్నారు.

# సంపాదకీయం

## మావోలకు పెద్ద దెబ్బ

విస్తీర్ణంలో చాలా దేశాలతో పోలిస్తే ఎంతో పెద్దదైన మధ్య భారతంలో



కొన్ని దశాబ్దాలుగా సాగు తున్న వామపక్ష తీవ్రవాదం క్షీణిస్తున్న జాడలు గత కొన్నేళ్లుగా కనబడుతుండగా... మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు బుధవారం తెల్లవారుజామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించారు. అబూజ్‌మఢ్ అడవుల్లో జరిగిన ఆ ఎన్‌కౌంటర్‌లో ఆయనతోపాటు మరో 26 మంది నక్సలైట్లు చనిపోయారని, వారిలో పలువురు కీలక నేతలు ఉండొొచ్చని అధికారిక ప్రకటన చెబుతోంది.ఇరుపక్షాల మధ్యా జరిగిన కాల్పుల్లో భద్రతా బలగాల్లోని ఒక జిల్లా రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోగా, మరికొొంతమంది గాయపడ్డారని అధికారిక కథనం. ప్రధాన కార్య దర్శి స్థాయి నేత మరణించటం మావోయిస్టు పార్టీకి నిస్సందేహంగా కోలుకోలేని దెబ్బ. అందుకే కావొచ్చు... ఈ ఎన్‌కౌంటర్ గర్వించదగ్గ విజయమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివాసీల హక్కుల కోసం, దోపి%ఎ%౼ నిరోధానికీ ఆయుధం పట్టామని చెబుతున్న మావోయిస్టులు ఇన్ని దశాబ్దాల పోరాటంలో తమ చర్యల పర్యవసానాలనూ, వాటి నిరర్థకతనూ గమనించి సరిచేసుకోలేకపోయారని అర్థమవుతుంది. నక్సలైట్ ఉద్యమం పూర్వాపరాలు గమనిస్తే అదెప్పుడూ పడుతూ లేస్తూనే సాగింది. కానీ తమ పోరాటాలపై రాజ్యం ప్రతిసారీ ఎందుకు పైచేయి సాధించ గలుగుతున్నదన్న అంశంపై వారు దృష్టి పెట్టినట్టు లేదు.అంతకుముందు దేశంలో చెదురుమదురుగా జరిగిన సాయుధ పోరాటాలు అంతరించాయనుకుంటున్న తరుణంలో 1967లో పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లా సిలిగుడి డివిజన్‌లో మారుమూల గ్రామమైన నక్సల్బరీలో రాజు కున్న ఉద్యమం వేగంగా విస్తరించి సీపీఐ(ఎంఎల్) ఆవిర్భావానికి దారితీసింది. మూడేళ్ల లోపునే పోలీసులు ఆ ఉద్యమాన్ని అణిచేయగలిగారు. దానివెంబడే అప్పటి ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో వెల్లువెత్తిన ఉద్యమం సైతం ఎన్‌కౌంటర్ల పరంపర తర్వాత మూడేళ్లకే సద్దుమణిగింది.తిరిగి మరో ఆరేళ్లకు ఉత్తర తెలంగాణలో తలెత్తి విస్తరించిన ఉద్యమం ఒక్కటే దీర్ఘకాలం సాగిందనుకోవాలి. ఈ మూడు చోట్లా ఒకేవిధంగా మొదట్లో మధ్యతరగతి, మేధావి, విద్యార్థి వర్గాలను ఆకర్షించిన ఉద్యమాలు అనంతర కాలాల్లో ఆ వర్గాలకు ఎందుకు దూరమయ్యాయన్న విశ్లేషణను మావోయిస్టులు చేసుకోలేదని వారి ఆచరణ తీరు గమనిస్తే అర్థమవుతుంది. మరోపక్క నక్సల్ ఉద్యమం చీలికలూ, పేలికలూ అయింది. సీపీఐ (ఎంఎల్) భిన్నవర్గాలుగా విడిపోయింది. లిబరేషన్ వంటి పార్టీలు పార్ల మెంటరీ పంథాకు మళ్లి చెప్పుకోదగ్గ విజయాలు సాధిస్తున్నాయి.పాలకులెవరైనా ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయటానికీ, ప్రభుత్వ విధా నాలు సక్రమంగా లేవనుకుంటే ప్రజల్ని కూడగట్టి ఉద్యమించటానికీ ఎప్పుడూ అవకాశాలుంటాయి. 2014లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక భూసేకరణ చట్టం సవరించినప్పుడూ, అనంతర కాలంలో సాగు చట్టాలు తీసుకొచ్చినప్పుడూ రైతాంగం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.చివరకు కేంద్రం ఆ చర్యల్ని వెనక్కి తీసుకోక తప్పలేదు. మావోయిస్టు పార్టీ వీటిని గమనంలోకి తీసుకుందా? అంతక్రితం 1977 తర్వాత ఉద్యమాల్లోకి ప్రజల్ని కూడగట్టడంలో విజయం సాధించినా అటుపై ఆ ఉద్యమాలకు తోడు సాయుధ చర్యలు కూడా మొదలయ్యాయి. పర్యవసానాలు తెలియని యువ తను మొదట్లో ఇవి ఆకర్షించివుండొొచ్చు. కానీ ప్రభుత్వ బలగాలు పకడ్బందీ వ్యూహాలు అమలు చేయటం ప్రారంభించాక ఆ సాయుధ చర్యలు వ్యతిరేక ఫలితాలిస్తాయి.సమస్యలెన్నివున్నా ప్రజలు మౌలికంగా శాంతియుత జీవనాన్ని కోరుకుంటారు. నిత్యం ఉద్రిక్త తల నడుమ అనిశ్చితిలో బతికే స్థితి ఉన్నప్పుడు దాన్నుంచి సాధ్యమైనంత త్వరగా బయటపడటా నికి ప్రయత్నిస్తారు. ప్రభుత్వాలు అణచివేత చర్యలతోపాటు వారి ప్రశాంతతకు హామీ ఇచ్చిన ప్పుడు సహజంగానే ఉద్యమాల వైపు మొగ్గు తగ్గుతుంది. మొదట్లో ఉన్నత చదువులు చదివినవారు భద్రమైన జీవితాన్నీ, బంగారు భవిష్యత్తునూ వదులుకుని ఆ ఉద్యమాల వైపు వెళ్లిన మాట వాస్తవం.అందుకు నిరుద్యోగం, ప్రభుత్వ వ్యవస్థల్లో పెరిగిన అవినీతి వంటివి కారణం అయ్యాయి. కానీ 1990వ దశకం చివరిలో ప్రపంచీకరణ తర్వాత మన దేశంలో పెట్టుబడులు వెల్లువలా రావటం, యువతకు మెరుగైన అవకాశాలు ఏర్పడటం మొదలయ్యాక ఉద్యమాల పట్ల విముఖత ఏర్పడింది. ఈ తరం విద్యార్థులు అటువైపు వెళ్లటం మాట అటుంచి, వారిలో అత్యధికులకు ఆ ఉద్య మాలపై కనీస అవగాహన కూడా లేదు. మావోయిస్టు ఉద్యమంలో కొత్త రిక్రూట్‌మెంట్ గణనీయంగా తగ్గి పోయిందని గణాంకాలు చెబుతున్నాయి. ఉద్యమంలో మధ్యతరగతి వర్గానికి బదులు ప్రస్తుతం ఆదివాసీల ప్రాబల్యం గతంతో పోలిస్తే పెరిగింది. కానీ దానికి సమాంతరంగా ఆదివాసీలను తమవైపు తిప్పుకోవటంలో భద్రతా బలగాలు సైతం విజయం సాధించగలిగాయి. నంబాల కేశవరావు తదితర ఉద్యమ నేతలు ఎన్‌కౌంటర్లలో మరణించటం ఆ పర్యవసానమే! వర్తమానంలో విస్తృతంగా అభివృద్ధి చెందిన సాంకేతికత సైతం బలగాలకు అందివచ్చింది.నక్సలిజాన్ని వచ్చే ఏడాది మార్చి ఆఖరుకల్లా అంతం చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తరచూ చెబుతున్నారు. జరుగుతున్న పరిణామాలు గమనిస్తే అది సాధ్యమేనన్న అభిప్రాయం కలుగుతుంది. ఏదేమైనా ఈ సమస్య హింసకు తావులేకుండా శాంతియుతంగా పరిష్కారమైతే సమాజం సంతోషిస్తుంది. అందుకు మావోయిస్టులు తమ పంథా మార్చుకుని సహకరించాలి. వారు పునరాలోచించుకునేందుకు కేంద్రం కూడా వ్యవధినివ్వాలి.

# ఎన్నికలప్పుడే రాజకీయాలు...

# అందరినీ కలుపుకుని పోతా

మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేసేందుకు కంకణం కట్టు-కున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని సిఎం రేవంత్ వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని అన్నారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీ 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని మాకు చెప్పండని కోరారు. పదవి ఉంటేనే వస్తా అంటే ఎలా? అని ప్రశ్నించారు. మేము పదేళ్ల ప్రతిపక్షంలో ఉన్నామని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలని హితవు పలికారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి సీఎం అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు- కేటాయించామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు- వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను ముందున్న అన్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటు-న్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు.అలాగే సీఎం రేవంత్‌రెడ్డి జగ్గారెడ్డి గురించి మాట్లాడారు. జగ్గారెడ్డి భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెబుతున్నా. వారికి మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు ఇస్తారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు...ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. ఐఐటీ, ఐఎస్‌బీ, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తాంఅని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## వందేళ్లయినా కెసిఆర్ ఫ్యామిలీ అంతా ఒక్కటే

మొదటిపేజీ తరువాయి

కోమటి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. లెటర్ ఆలోచన ఎలా వచ్చిందో, ఎక్కడ ప్లాన్ వేశారో తనకంతా తెలుసునని చెప్పారు. 20 లేదా 30 సీట్లలోనే బిఆర్ఎస్ పోటీ- చేస్తుందని, బిఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో బిజెపితో కలుస్తుందని జోస్యం చెప్పారు. వందేళ్లయినా కెసిఆర్ కుటుంబం కలిసే ఉంటుందని, కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత గురించి ఆలోచించే సమయం తనకే లేదని, ఇక మా సిఎం రేవంత్ రెడ్డికి ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. వరంగల్ లో కెసిఆర్ పెట్టిన సభ తాను ఒక్కడినే పెట్టగలనని కోమటి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాసకు భవిష్యత్తు లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసినట్లు- బయటకు వచ్చిన లేఖపై ఆయన స్పందించారు. ఆ లేఖ.. ఓ జోక్ అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడారు. మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ రాసే లేఖ ఓ పద్ధతిగా ఉందా? ఆ లేఖను సృష్టించాల్సిన అవసరం మాకేంటి? భారాసలో చీలిక ఏమీ లేదు.. ఇదంతా ఓ డ్రామా. దానిలో భాగమే ఈ లేఖ. తండ్రికి లేఖ రాయాల్సిన అవసరమేంటి? ఆమె నేరుగా చెప్పొచ్చు కదా! కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలు వస్తాయంటే ఎవరైనా నమ్ముతారా? వారు గొడవపడరు.. ఒకవేళ అలా జరిగితే అది ఆస్తుల గురించే అవుతుందని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

## హైదరాబాద్‌లో కోవిడ్ కేసు నమోదు

మొదటిపేజీ తరువాయి

తలనొొప్పి, ఒళ్లు నొప్పులు, రుచి, వాసన లేకపోవడం వంటి లక్షణాలు ఉండటంతో.. అన్నిరకాల పరీక్షలు చేయించగా.. కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ పేర్కొంది. మరోవైపు, ఢిల్లీలో కోవిడ్ కలకలం సృష్టిస్తోంది. ఇప్పటివరకు 23 కేసులు నమోదయ్యాయి.

కాగా, కోవిడ్ మొదటి వేవ్ 2020 ఏప్రిల్ నుండి 2021 మార్చి వరకు కొనసాగింది. యంత్రాంగం ఎంత కష్టపడినా వైరస్ వ్యాప్తికి అడ్డుకట్ట పడలేదు. లాక్‌డౌన్ సడలింపు వేళలో ప్రజలు నిత్యవసరాల కోసం రావడం, ఇతర ప్రాంతాలకు వెళ్ళడం.. ఆ సమయాన జాగ్రత్తలు పాటించకపోవడంతో కేసులు గణనీయంగా పెరిగాయి. మొదటి వేవ్‌లో కరోనా వ్యాక్సిన్ రావడంతో జనం ఊపిరి పీల్చుకున్నారు. తొలుత ఫ్రంట్‌లైన్ వారియర్స్‌కు వ్యాక్సిన్ అందించిన ప్రభుత్వం.. ఆతర్వాత అందరికీ ఇవ్వడానికి రెండేళ్లు పట్టింది.కోవిడ్ రెండో వేవ్ 2021 ఏప్రిల్‌లో ప్రారంభం కాగా డిసెంబర్ వరకు కొనసాగింది. ఈ వేవ్‌లో తెలంగాణ వ్యాప్తంగా పరిశీలిస్తే ఖమ్మం జిల్లానే ఎక్కువ తల్లడిల్లింది. కోవిడ్ సోకిన రెండు, మూడు రోజులకే కొందరు మృతి చెందడమే కాక వృద్ధుల మరణాలు గణనీయంగా నమోదయ్యాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో పడకలు సరిపోక చికిత్స అందకపోవడంతో గంటల్లోనే ప్రాణాలు వదలడం సాధారణంగా మారింది. దీనికి తోడు చాలాచోట్ల ఆక్సిజన్ కొరత ఏర్పడింది.

## మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

మొదటిపేజీ తరువాయి

బ్రెజిల్, సురినామ్, కేమెన్ ఐలాండ్స్, గయానా, ట్రినిడాడ్ , టొబాగో నుంచి వచ్చిన పోటీ-దారులకు.. 'హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత తెలంగాణలో మహిళల భద్రత, సాధికారతపై ప్రపంచానికి మీరు ఏ సందేశాన్ని ఇస్తారు..' అనే ప్రశ్న అడిగారు. ఇందుకు మిస్ గయానా సమాధానం ఇస్తూ.. 'మహిళలు ఎక్కడి-కై-నా వెళ్ళగలరు. భద్రత అనేది హక్కు. మహిళలు స్వేచ్ఛగా జీవించడానికి తెలంగాణ అనువైన ప్రదేశం' అని ప్రశంసించారు. కాంటినెంట్ తుది రౌండ్ విజేతగా నిలిచిన మిస్ ట్రినిడాడ్ ,టొబాగో మాట్లాడుతూ.. 'ప్రగతి, సాధికారత ఒకటే. ఈ రెండిటిపై తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటు-న్న చర్యలు అభినందనీయం. సగం జనాభా వెనుకబడి ఉంటే విజయం సాధించలేము. మరీ ముఖ్యంగా మహిళలను ముందుకు నడిపిస్తున్న తెలంగాణకు ధన్యవాదాలు' అని ఆమె అన్నారు. అందగత్తెలు మహిళా సాధికారత విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని ప్రశంసించారు.

## ఏ తప్పూ చేయకుంటే నోటీసు ఇవ్వగానే ఉలుకు ఎందుకు?: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పూ చేయకుంటే నోటీసు ఇవ్వగానే అంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. నోటీసు ఇవ్వగానే కమిషన్‌ను తప్పుబడుతూ మాట్లాడటం విచారకరమన్న ఉత్తమ్.. ఇందిరగాంధీ లాంటి వాళ్లే కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారని గుర్తు చేశారు. నోటీసులు ఇచ్చాక జ్యుడీషియల్ కమిషన్‌నే కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకే జ్యుడీషియల్ కమిషన్ వేశామన్నారు.

"బాంబులు వేశారని చెబుతున్నారు.. అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు. మేడిగడ్డపై బాంబులు వేస్తే అప్పుడు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు పేర్కొనలేదు. కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగుతో పోల్చుతూ కాగ్ నివేదికలో పేర్కొంది. భారాస నేతలు జేబులు నింపుకొనేందుకు మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. డీపీఆర్‌లో పేర్కొన్న ప్రదేశం కాకుండా మరోచోట ప్రాజెక్టు కట్టారు. నాలుగు రెట్లు వ్యయం పెరిగిన ప్రాజెక్టుతో అదనపు ఆయకట్టు నామమాత్రంగా పెరిగింది. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. కాళేశ్వరం తెల్ల ఏనుగుగా మారబోతోందని కేంద్ర సంస్థలు చెప్పాయి. భారాస ఎంపీల మద్దతుతోనే ఎన్డీఎస్ఏ చట్టం వచ్చింది. కాళేశ్వరం డీపీఆర్, రీడిజైన్, నిర్మాణంలో లోపాలున్నాయని ఎన్డీఎస్ఏ చెప్పింది. ప్రాజెక్టును పునఃవినియోగంలోకి తేవడంపై మేం చాలా అధ్యయనం చేస్తున్నాం. ప్రాజెక్టు పునాదుల్లోనే ఎన్నో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కూలిపోయిన ప్రాజెక్టును అద్భుతమని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. జ్యుడీషియల్ కమిషన్ ముందు హాజరై వాళ్ల వాదన ఏంటో వినిపించాలి" అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

## కవిత లేఖ ఓటిటి ఫ్యామిలీ డ్రామా

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. తెలంగాణను విఫలం చేశాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వారంత కలిసి బీజేపీని నిందిస్తున్నారని చెప్పారు. కుటుంబ పాలనను తమ పార్టీ నిత్యం వ్యతిరేకిస్తునే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అది గాంధీ ఫ్యామిలీ అయినా.. కల్వకుంట్ల ఫ్యామిలీ అయినా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కుటుంబ పార్టీలు వారి వ్యక్తిగత సంక్షోభాలను ప్రజా భావోద్వేగంగా మార్చడానికి ప్రయత్నిస్తాయన్నారు. ఎవరైనా దోషి అయితే.. వారిని ఏదీ రక్షించ లేదన్నారు. కానీ ఈ అంశాన్ని తెలంగాణ చూస్తుందని.. ఆ క్రమంలో ఈ డ్రామాను తీవ్రంగా పరిగణించడం లేదని తెలిపారు.

అయితే ప్రతీ సర్వేలో భారతీయ జనతా పార్టీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు. శబ్దం లేకుండా, అధికారం లేకుండా, కేవలం ప్రజల నమ్మకంతోనే తమ పార్టీ ప్రజల్లో అంతర్లీన ప్రవాహంగా వెళ్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు నిజమైన మార్పుతోపాటు- అభివృద్ధిని సైతం కోరుకుంటున్నారని తెలిపారు. రాజకీయం.. కుటుంబ డ్రామా కాదన్నారు. ఆ మార్పు బీజేపీతోనే అవుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక కల్వకుంట్ల కవిత లేఖపై బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు స్పందించారు.కవిత లేఖ రాజకీయ పంచాయితీనా? ఆస్తుల పంచాయితీనా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కవిత మరో షర్మిల కాబోతున్నట్లు- కనిపిస్తోందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి కవిత వెళ్లే అవకాశాలు కనపడుతున్నాయన్నారు. కవిత లేఖ డ్రామా వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు కనిపిస్తోందని చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో వారసత్వ చిచ్చు నిజమని తెలుస్తోందన్నారు. కవితను బయటకు పంపేందుకే కేటీఆర్, హరీశ్‌రావు ఒకటయ్యారని తెలిపారు. ఎవరు ఏం చేసినా తెలంగాణలో మాత్రం బీజేపీదే అధికారమని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
శనివారం , మే 24 ,2025

## మైఫీల్ హెూటల్ వద్ద చాకుతో దాడి చేసిన వ్యక్తి రిమాండ్



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 23 :** నిజామాబాద్ నగరంలోని బోధన్ రోడ్డు లో గాల మైఫీల్ హెూటల్ వద్ద చాకుతో దాడి చేసిన వ్యక్తిని రిమాండ్ కు తరలించినట్లు వన్ టౌన్ ఎస్ఎచ్ఓ బి.రఘుపతి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. గత సంవత్సరం వినాయక నిమజ్జనం రోజున ఆర్య నగర్ లో జరిగిన గొడవను మనసులో పెట్టుకొని ఈనె 20న రాత్రి నిజామాబాద్ పట్టణ కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైఫీల్ హెూటల్ వద్ద నగరంలోని వినాయక్ నగర్ కు చెందిన దోమల సాయికుమార్ పై కత్తి తో దాడి చేసి గాయపర్చిన కేసులో వినాయక్ నగర్ కు చెందిన కన్నిగిడే సాయికుమార్ ని అరెస్టు చేసి గౌరవనీయ న్యాయస్థానం ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మర్యాదపూర్వం కలిసిన డిచ్ పల్లి తహసిల్దార్



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) 23 :** నిజామాబాద్ రూరల్ డిచ్ పల్లి,మండల తహసిల్దారుగా బాధ్యతలు తీసుకున్న కోరిపల్లి సతీష్ రెడ్డి శుక్రవారం రోజు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం ఇచ్చారు.కోరిపల్లి సతీష్ రెడ్డి తహసిల్దార్ రాజంపేట్ మండలం నుండి డిచ్ పల్లి కి బదిలి పై వచ్చారు.గతంలో జక్రాన్ పల్లి మండల తహసిల్దారుగా విధులు నిర్వహించారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 23 :** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పలు వివాహ శుభకార్యాల్లో పాల్గొన్నారు. డిచ్పల్లి మండలం ధర్మారంలోని బృందావన్ గార్డెన్లో జరిగిన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మేనకోడలు వివాహ మహెూత్సవానికి హాజరైన ఆయన, నూతన వధూవరులను ఆశీర్వదించి, ఆయుష్షుతో కూడిన సుఖసంతోషాల కుటుంబ జీవితం కలగాలని ఆకాంక్షించారు.అలాగే నిజామాబాద్ నాల్కల్ రోడ్‌లోని పట్టణ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో కాంగ్రెస్ నాయకులు పిప్పర శ్రీనివాస్ చిన్న కూతురు వివాహ శుభకార్యంలో కూడా పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, వధూవరులను ఆశీర్వదిస్తూ, దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతో పాటు డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, రూరల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మాజీ నరేష్, నాయకులు మునిపల్లి సాయిరెడ్డి, వాసు బాబు, కాళ్లూరు అగ్గు భోజన్న, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## హబీబ్ నగర్ లో చాకుతో దాడి చేసిన వ్యక్తి రిమాండ్ కు తరలింపు



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 23 :** నిజామాబాద్ నగరం కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 20 రాత్రి 09:30 గంటలకు, హబీబ్ నగర్ లో షేక్ షహబాత్ వయసు 24 సంవత్సరాలు వృత్తి ఎలక్ట్రిషన్ నివాసం హబీబ్ నగర్, పై కత్తి తో దాడి చేసి గాయపర్చిన కేసులో ముఖ్య సూత్రధారి అయినటువంటి ఏ1 గా ఉన్న షేక్ హర్షద్ వయస్సు 20 సంవత్సరాలు, వృత్తి లేబర్ నివాసం ధర్మపురి హిల్స్, అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచి జుడిషియల్ కస్టడీ లో రిమాండ్ కు తరలించిన్నట్లు ఎస్ హెచ్ ఓ బి. రఘుపతి తెలిపారు.

## బైక్ ను ఢీకొట్టి లారీ బోల్తా...ఇద్దరు యువకుల దుర్మరణం



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 23 :** నిజామాబాద్ జిల్లాలోని 44వ నంబర్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జక్రాన్ పల్లి మండలం వివేక్ నగర్ తాండ సమీపంలో శుక్రవారం సాయంత్రం బైక్ ను లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ సంఘటనలో లారీ అతివేగంగా ఉండడంతో బోల్తా పడింది. ఈ ఘటనలో వివేక్ నగర్ తాండకు చెందిన భానోత్ శ్రీను, కేశ్ పల్లి తాండకు చెందిన నవీన్ అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవర్, క్లీనర్లు కూడా గాయపడినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. జక్రాన్ పలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు





**- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 23 :** గ్రామ పాలన అధికారుల నియామకం కోసం ఈ నెల 25న (ఆదివారం) జరిగే రాత పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. రాత పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై శుక్రవారం ఆయన తన ఛాంబర్లో అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష కోసం చేపట్టిన చర్యల గురించి ఆయా శాఖల వారీగా అధికారు లను వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావర ణంలో సజావుగా రాత పరీక్ష జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో 330 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారుల నియామక రాత పరీక్షకు హాజరు కానున్నారని, వీరికి నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 గంట వరకు పరీక్ష కొనసాగుతుందని సూచించా రు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని హితవు పలికారు. పరీక్ష ప్రారంభం అయిన మీదట ఆలస్యంగా వచ్చే వారిని లోనికి అనుమతించరని స్పష్టం చేశారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పర్యవేక్షణ జరపాలని, నియమ నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. పరీక్షా కేంద్రం లోని అన్ని గదులలో అభ్యర్థులకు తగిన సదుపాయాలు అందుబాటు లో ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా రవాణా అధికారి ఉమా మహేశ్వరరావు, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, తహసిల్దార్ బాలరాజు, హెచ్ సెక్షన్ సూపరింటెం డెంట్ పవన్ తదితరులు పాల్గొన్నా రు.

# మున్సిపల్ వాహనం బోల్తా





**- తృటిలో తప్పిన పెను ప్రమాదం**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 23 :** నిజామాబాద్ నగరంలోనిఇంద్ర పూర్ రోడ్డులో చెత్తను తీసుకెళుతున్న మున్సిపాలిటీ వాహనం బోర్లా పడడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది. నిత్యం వందల రకాల వాహనాలతో రద్దీగా ఉండే రోడ్డు పరిస్థితి దయనీయంగా ఉండడంతో కాలనీవాసులు, వాహన చోదకులు దినదిన గండంగా గడుపుతునామన్నారు. ఈ రోడ్డు గుండా ప్రయాణిస్తున్నారని అడుగడుగునా గుంతలు ఉండడంతో గుప్పిట్లో పెట్టుకుని వాహనాలు నడుపుతున్నామని అన్నారు. ఉదయం చెత్తను తీసుకెళ్లడానికి వచ్చిన మున్సిపల్ చెత్త వాహనం గుంతల మయమైన రోడ్డులో వెళుతూ అదుపుతప్పి బోర్లా పడిందని దీనితో అందులో ఉన్న కార్మికులకు ఎలాంటి అపాయం జరగకపోవడంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు.స్కూలు ప్రారంభమైతే రోజుకు 30 నుంచి 40 వాహనాలు తిరుగుతూ ఉంటాయి సెలవులు కావడంతో వాహనములు తిరగడం లేదు ఇక 15 రోజులైతే ఇంద్ర పూర్ కల్లు డిపో రోడ్డు రద్దీగా ఉంటుంది అధికారులకు గత 5 సంవత్సరాల నుంచి అధికారులకు విన్నమించిన పట్టించుకునే లేకపోవడంతో కాలనీవాసులు ఆవేదన వారు వ్యక్తం తెలుపుచున్నారు. ఇకనైనా అధికారులు ప్రజాప్రతినిధులు కళ్ళు తెరిచి రోడ్డు మరమ్మత్తులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు.

## మెడికల్ కాలేజీకి తండ్రి డెడ్?బాడీ డొనేట్ చేసిన కొడుకు

**పినపాక (మన వెలుగు) మే 23 :**



అశ్వాపురం : అవయవదానం మహాదానం అంటారు. తన శరీరాన్ని ఏదైనా వైద్యవిద్యా సంస్థకు దానం చేయాలనే తండ్రి చివరి కోరిక నెరవేర్చారు. తండ్రి చనిపోయినా ఆయన గొప్ప సంకల్పానికి ఆ కొడుకు ఆయువు పోశాడు.వివరాల్లోకి వెళ్తే... అశ్వా పురం మండలంలోని సీతారాంపు రం గ్రామం కు చెందిన బలుగూరి రామిరెడ్డి ఈరోజు అనారోగ్యంతో చనిపోవడంతో వారి కుమారుడు బలుగూరి మధు తెలంగాణ సిఐటియు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు తన తండ్రి మృతి చెందిన తర్వాత తండ్రి మృతదేహా న్ని కొత్తగూడెం మెడికల్ కాలేజీకి విద్యార్థులకు పరిశోధన నిమిత్తం వైద్య విద్యార్థులకు నాలెడ్జ్ పెరిగేందుకు ఉపయోగపడాలని ఉద్వేగానికి లోనవుతూ చెమ్మర్చిన కళ్ళతో తన తండ్రి మృతదేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించినందు కు సంతోషంగా ఉందని చనిపో యిన తర్వాత కూడా పదిమందికి ఉపయోగపడాలని తన తండ్రి చివరి కోరిక కూడా అదే అని బలుగూరి మధు అన్నారు.

## దేశం కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం



**నారాయణపేట ప్రతినిధి (మన వెలుగు) మే 23 :** దేశం కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం కావాలని దేశ రక్షణ ప్రధాన కర్తవ్యం గా భావించాలని అందుకు ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని బిజెపి సీనియర్ నాయకులు నాగురావు నామాజీ అన్నారు,మనం సైతం దేశం కోసం సైనికులకు వందనం అనే ప్రత్యేక కార్యక్రమంతో ముందుకు సాగాలని నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం తిరంగా ర్యాలీ నిర్వహించారు, ప్రధాన చౌరస్తా నుండి సత్యనారాయణ చౌరస్తా వరకు జాతీయ జెండాలు పట్టుకొని భారీ ర్యాలీ నిర్వహించారు,ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట జిల్లా బిజెపి కార్యకర్తలు మరియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నిజామాబాద్ సెంట్రల్ జైల్ సూపరిండెంట్



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 23** నిజామాబాద్ సెంట్రల్ జైల్ సూపరిండెంట్ బాధ్యతలు తీసుకున్న చింతల దశరథం శుక్రవారం రోజు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు జైలు విధి విధానల గురించి అడిగి తెలుసుకున్నారు.

# కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు ఘన సన్మానం

- **ముఖ్య అతిథులుగా పాల్గొన్న హుజురాబాద్ టౌన్ సిఐ టీ కరుణాకర్, టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్**



హుజురాబాద్ పట్టణంలోని స్థానిక న్యూ కాకతీయ ఉన్నత పాఠశాలలో గ్లోబల్ ఫోటోకాన్ కరాటే డు అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో బెల్ట్ మెరిట్ టెస్టులో కరాటే విద్యార్థులు విజయం సాధించిన సందర్భంగా విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనైనది. ఇట్టి సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హుజురాబాద్ టౌన్ సిఐ టీ కరుణాకర్,తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, బెల్ట్ మెరిట్ టెస్టులలో విజయం సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే ను తన వృత్తిగా ఎంచుకొని ఎంతోమంది విద్యార్థుల ను తీర్చిదిద్దుతు వారి భవిష్యత్తుకు మంచి పునాది వేస్తున్న కృషీవలుడు కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ను మనస్ఫూర్తిగా అభినందించి నారు.కరాటే విద్యార్థులను మానసికంగా పరిపక్వత చెందునట్లు చేయడమే కాకుండా శారీరకంగా దృఢ పరుస్తుందని, అదేవిధంగా కరాటే పిల్లలలో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తూ వారు సమాజంలోని ఏ సమస్యనైనా ఎదుర్కోవడానికి సంసిద్ధులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు ధైర్యంగా ముందడుగు వేస్తూ తమను తాము రక్షించుకోవడానికి కరాటే దోహదపడుతుందని వారు విశ్వాసాన్ని వ్యక్తపరిచినారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండా గణేష్,అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు ఖలీద్ హుస్సేన్ ,ప్రైవేట్ కాలేజ్ ప్రిన్సిపాల్ పెండ్యాల రాజిరెడ్డి, కరాటే అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ , బత్తుల రాజుకుమార్, టి.గోపాల్, కరాటే మాస్టర్లు ఎస్కే జానీ, శ్రీనాథ్ మరియు విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# మోడీ పాలనలో పెట్టుబడిదారులకు రాయితీలు,పేదలకు భారాలు





- **ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి**
- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ**

కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వము అధికారం చేపట్టిన నాటి నుండి పెట్టుబడిదారులకు,కార్పొరేట్ శక్తులకు రాయితీలు కలిపిస్తూ పేదలకు మాత్రం బారాలు మోపుతున్నారని గ్రామీణ పేదలకు బువ్వ పెడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నారని ఈ కుట్రలకు వ్యతిరేకంగా ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు.శుక్రవారం రోజున తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గొల్లనకొండ గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి కార్మిక సమస్యలను తెలుసుకొని అనంతరం వారి ఉద్దేశించి నర్సింహ మాట్లాడుతూ మోడీ 11 సంవత్సరాల పాలనలో ప్రజలపైన భారాలు మోపడం తప్ప వారికి చేసింది ఏమీ లేదని విమర్శించారు.దేశవ్యాప్త పోరాట ఫలితం 2005లో వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి అనేక రకాలైన కొర్రీలు పెడుతూ కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి చట్టాన్ని ఎత్తివేయాలనే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. కూలీలకు రోజు కూలీ 600 ఇవ్వమంటే 307 రూపాయలు నిర్ణయించ 150 వందల నుంచి 200 రూపాయలు ఇవ్వడం ఏమిటి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 6 కోట్ల పని దినాలు అవసరం ఉంటే 3 కోట్ల పని దినాలను కల్పించడమేమిటి అని కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని నర్సింహ ప్రశ్నించారు. చట్టంలో కార్మికులు తాగడానికి నీళ్లు ,నీడ కోసం టెంటు,మెడికల్ కిట్టు లాంటి మౌలిక సౌకర్యాలు ఉంటే వాటిని అమలు చేయడం లేదని ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేసి కొత్త జాబ్ కార్డులు ఇచ్చి నూతన పనిముట్లు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇచ్చి పర్మినెంట్ చేసి జీతాలు పెంచాలని,ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ఉచిత వైద్యం అందించాలని,చనిపోతే 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,సంవత్సరానికి 200 వందల రోజుల పని దినాలు కల్పించి రోజు కూలీ 600 ఇవ్వాలని కోరారు.వీటి సాధన కోసం 30వ తేదీన నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీ నారాయణ, సంఘం నాయకులు మధ్యపురం ఉప్పలయ్య ఫీల్డ్ అసిస్టెంట్ గంధమల్ల రామచంద్రం, ఉపాధి హామీ కార్మికులు సందపెల్లి అండాలు, ఆనందం,గుర్రం లావణ్య,గంధమల్ల మహేశ్వరి, మౌనిక,బాకీ మమత,బోడ యాదగిరి, బలంతుల చంద్రయ్య, కల్యూరి సుజాత,కాస ఎల్లమ్మ, గంధమల్ల ఆదాం, కవిత, బొవనగిరి కుమార్, కళ్యాణి, బోడ అంజయ్య, లక్ష్మి, బాకీ ప్రేమలత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల నాయకత్వాన్ని బలోపేతం చేయాలి





- **మల్లీశ్వరి వీలీడ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్**

మహిళలు అన్ని రంగాలలో ముందుకెళ్లేందుకు గాను నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు వీలీడ్ ప్రోగ్రామ్ ద్వారా కృషి చేస్తున్నామని వీలీడ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మల్లీశ్వరి అన్నారు.శుక్రవారం రోజున బోస్కో సేవా కేంద్ర యాత్ర సంస్థల సంయుక్త నిర్వహణలో మహిళల జీవనశైలి – ఆరోగ్యం,పరిశుభ్రత పై యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మల్లీశ్వరి మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో చాలా అవగాహన కలిగిఉండాలని ఇందుకోసం బోస్కో సేవా కేంద్రం,యాత్ర సంస్థల ద్వారా ఈ మండలంలో పనికేబిస్తున్నామని అన్నారు.మహిళలు ముఖ్యంగా స్థానిక ఆశా మరియు అంగన్వాడీ సిబ్బంది సేవలు సద్వినియోగం చేసుకోవాలని గర్భిణీ స్త్రీలు,బాలింతలు సరైన పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు.యాత్ర సంస్థ డైరెక్టర్ సురుపంగ శివలింగం మాట్లాడుతూ మహిళా సమగ్ర సాధికారత కోసం అందరుకలిసిరావాలని సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ రంగాలలో సైతం సమానవాట కోసం కృషి జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.మంజుల, మాధవి ,శ్రీలత, శోభ లతో పాటు సుమారు డెబ్బై ఐదు మంది

# రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి జన్మదినం సందర్భంగా పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసిన పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్



తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల మరియు సినీటోగ్రాఫీ శాఖామాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేద ప్రజలు ఆపదలో ఉంటే తానే ఆపదలో ఉన్నట్లుగా భావించి అనునిత్యం ప్రజల మధ్య పేద ప్రజలకు సేవలు చేస్తూ ఎంతోమంది పేద విద్యార్థులను ప్రతీక్ రెడ్డి పౌండేషన్ ద్వారా ఉన్నతమైన చదువులు చదివించి డాక్టర్లను ఇంజనీర్లను పైలెట్లను చేసిన ఘనత శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి దక్కుతుందని అన్నారు ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి పాత్ర కీలకమని అన్నారు మహాత్మ గాంధీ యూనివర్సిటీ బ్రాహ్మణవెల్ల ప్రాజెక్ట్ శ్రీశైలం సొరంగం పనులు బీబీనగర్ ఎమ్స్ ఆస్పత్రి కోసం ఎంపీగా ఉన్న సమయంలో 1300 కోట్లు నిధులు తీసుకొని వచ్చి ఆసుపత్రిని అభివృద్ధి చేయించడం జరిగింది రాష్ట్రంలో అనేక రోడ్లును ఫోర్ లైన్లుగా మార్చి గౌరెల్లి టు భద్రాచలం వయా చత్తీస్గడ్ రోడ్లు వేయించడం మండల కేంద్రాలకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా డబల్ రోడ్డు గ్రామీణ ప్రాంతాల రవాణా సౌకర్యం సులభంగా చేసిన ఘనత కుమార్ రెడ్డి వెంకట్ రెడ్డి గారికి దక్కుతుందని అన్నారు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారికి గారికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో మరి ఉన్నతమైన పదులను అలంకరించాలని ఆ భగవంతుని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కైరవకొండ వెంకటేష్ రాచమల్ల రమేష్ శిగ నరేష్ గౌడ్ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్ పల్లెలరా యాదగిరి దాసరి మధు గ్యాస్ చిన్న బండారు రవివర్ధన్ డాకురి ప్రకాష్ చిన్నగారి బలరాం జువ్వాడి శ్రీధర్ గౌడ్ రషీద్ షానూర్ బట్టు మహేందర్ లింగం సత్తి సాయి ప్రభాకర్ గంగారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ బాధితులకు పరిహారం అందించిన ఎమ్మెల్యే బిఎమ్ఆర్




తాండూరులో నర్సింగ్ కళాశాల నిర్మాణంలో సర్వే నెంబర్ 52/7లో మూడు ఎకరాల భూమి కోల్పోయిన బాధిత భూపట్టాదారులు కేతవత్ మల్కిబాయ్,కేరీబాయ్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి పరిహారంగా రూ.54,00,000/- సంబంధించిన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమములో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్, డిపిసిసి మాజీ అధ్యక్షులు పట్లోళ్ల నర్సిములు,తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హబీబ్ లాల,మాజీ కౌన్సిలర్లు రాము,ప్రభాకర్ గౌడ్,యువ నాయకులు తధితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులని ఆశీర్వదించిన తాండూరు ఎమ్మెల్యే బయ్యని మనోహర్ రెడ్డి



తాండూరు పట్టణంలోని తులసీ గార్డెన్స్, వినాయక కన్వెన్షన్,బాలాజీ, వెంకోబ,గగ్రాని,కింగ్స్ ప్యాలెస్ మరియు వీరారెడ్డి పల్లి గ్రామంలో జరిగిన పలు వివాహ,శుభకార్యాల్లో పాల్గొని నూతన వధూవరులని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి విరితో పాటు తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,డిపిసిసి మాజీ అధ్యక్షులు పట్లోళ్ల నర్సిములు, తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హబీబ్ లాల,కోట్పల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి,మాజీ కౌన్సిలర్లు రాము, ప్రభాకర్ గౌడ్,యువనాయకులు తధీతరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎ సి పి మాధవి.




హుజురాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి)గా వి . మాధవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా, ఆమె కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏసిపి మాధవి, కమిషనర్ గౌస్ ఆలంకు పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఏసిపి మాధవికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమెకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. హుజురాబాద్ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మాధవి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఏసిపి మాధవి మాట్లాడుతూ, హుజురాబాద్ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌఎస్ ఆలం మార్గదర్శనంలో పని చేస్తానని ఆమె పేర్కొన్నారు.

# బీబీనగర్ బ్రిడ్జి పైనుంచి కారు బోల్తా



బీబీనగర్ బ్రిడ్జిపై నుంచి కారు బోల్తా పడడంతో నలుగురికి తీవ్రగాయాలైన ఘటన బీబీనగర్ లో జరిగింది.స్థానికుల తెలిపిన వివరాలప్రకారం...వరంగల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆల్టో కారు అదుపుతప్పి బ్రిడ్జి పైనుంచి బోల్తా పడింది.నలుగురికి తీవ్ర గాయలుకాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది.క్షతగాత్రులను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# గీతా సందేశంతో.. రెండో రోజూ కేన్స్‌లో ఐశ్వర్య మెరుపులు

22వ సారి కేన్స్ వేడుకలకు హాజరయ్యారు ఐశ్వర్యారాయ్. మొదటిరోజు హాఫ్ వైట్ శారీలో భారతీయత ఉట్టిపడేలా రాయల్ లుక్‌లో కనిపించిన ఆమె.. రెండో రోజూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. మోడ్రన్ దుస్తులు ధరించినప్పటికీ భారతీయ సంస్కృతి సంప్రదాయలకు విలువనిచ్చారు. తన డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.ప్రముఖ డిజైనర్ గౌరవ్ గుప్తా ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఫొటోలు షేర్ చేశారు. "ఐశ్వర్య ధరించిన డ్రెస్‌కు ఒక ప్రత్యేకత ఉంది. ఆ బనారసీ కేప్‌పై 'భగవద్గీతలోని 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే శ్లోకాన్ని చేతితో సంస్కృతంలో ఎంబ్రాయిడరీ చేశారు" అని తెలిపారు. దీంతో ఈరోజు ఐశ్వర్య ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను, భగవంతుడు అందించిన అమూల్య సంపద భగవద్గీత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. ఐశ్వర్య రెండోరోజు లుక్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అలాగే భగవద్గీతకు ఇటీవల యునెస్కో మెమొరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఐశ్వర్య ప్రపంచానికి చాటిచెప్పడం కోసం ఈ డ్రెస్ ధరించి ఉంటారని అభిప్రాయపడుతున్నారు. తొలిరోజు కూడా ఈ కేన్స్ క్వీన్ తన లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. కొన్నేళ్లుగా కేన్స్‌లో మెరుస్తున్న ఈ భామ ఈసారి భారతీయత ఉట్టిపడేలా.. చీరకట్టుతో నుదుటిన సిందూరం పెట్టుకొని సినీప్రియుల దృష్టిని ఆకట్టుకున్నారు.

# సూజిత్ సర్కార్ దర్శకత్వంలో రాజ్‌కుమార్?



'భూల్ చుక్ మాఫ్'తో థియేటర్లలో సందడి చేస్తూనే.. మరోవైపు తన రాబోయే ప్రాజెక్టుల కోసం రంగం సిద్ధం చేసుకుంటున్నారు బాలీవుడ్ కథానాయకుడు రాజ్‌కుమార్ రావు. తాజాగా ఆయన 'మద్రాస్ కేఫ్', 'పీకు' లాంటి చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు సూజిత్ సర్కార్‌తో ఓ సినిమా కోసం చేతులు కలిపినట్లు సమాచారం. "కొన్ని రోజులుగా సూజిత్, రాజ్ మధ్య ఓ ప్రాజెక్టు కోసం చర్చలు జరుగుతున్నాయి. కామెడీ నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాలో ఇద్దరు హీరోలు ప్రధాన పాత్ర పోషించనున్నారు. అందులో ఒకరే రాజ్. ప్రస్తుతం మరో కథానాయకుడిని వెతికే పనిలో ఉంది చిత్రబృందం. ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు ఇప్పటికే మొదలయ్యాయి. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఈ ఏడాది ద్వితీయార్ధంలో చిత్రీకరణ ప్రారంభం కానుంద"ని రాజ్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# ఆ విషయంలో దురదృష్టవంతుడిని – కమల్ హాసన్



'థగ్ లైఫ్' అంటూ ప్రేక్షకులను పలరించేందుకు సిద్ధమయ్యారు అగ్ర కథానాయకుడు కమల్ హాసన్ . మణిరత్నం దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా జూన్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ప్రచారంలో పాల్గొన్న కమల్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మలయాళ ఇండస్ట్రీపై తనకున్న అభిమానాన్ని వివరించారు. పరిశ్రమలోని దిగ్గజ దర్శక నిర్మాతలతో వర్క్ చేయలేకపోయినందుకు బాధపడ్డారు. మలయాళ పరిశ్రమలో అవకాశాల గురించి మాట్లాడుతూ.. "నా కంపెనీని నడపడానికి నేను ఇప్పటికీ సంపాదన వెంట పరుగెడుతున్నాను. నిజానికి నా దగ్గర ఉన్న డబ్బు కంటే ఎక్కువ అవసరం లేదు. కానీ, నా సినిమాలు తీయడానికి మరింత డబ్బు అవసరం. అందుకే ఆర్థికంగా బలపడడం కోసం మాలీవుడ్ ఇండస్ట్రీని ఎంచుకున్నాను. నేను ఒక విషయంలో దురదృష్టవంతుడిని. ఈ రంగంలోకి ప్రవేశించినప్పటికీ ఎం.టీ వాసుదేవన్ నాయర్, మృణాల్ సేన్ వంటి దిగ్గజాలతో నేను సినిమాలు చేయలేకపోయాను" అని చెప్పారు.సినిమా ఫలితాల గురించి మాట్లాడుతూ.. "నేను మూడేళ్ల వయసు ఉన్నప్పటి నుంచి నటించడం మొదలుపెట్టాను. ప్రతిరోజూ మంచి రోజుగానే భావిస్తాను. అందుకే సినిమా విడుదల రోజు ఆందోళన చెందను.  ఈ పరిణితి అనుభవాన్ని బట్టి వస్తుంది. ప్రతి సినిమా విజయం సాధించాలని కోరుకుంటాం. భారీ బడ్జెట్‌తో దాన్ని నిర్మిస్తాం. ఒక్కోసారి అనుకున్న ఫలితం రాదు. అప్పుడు కొన్నిసార్లు ఆడియన్స్‌ను నిందిస్తాం. మరికొన్నిసార్లు మనల్ని మనమే నిందించుకుంటాం. దీన్ని అంగీకరించడానికి కొంత సమయం పడుతుంది. వయసు, అనుభవం మనకు ఎన్నో విషయాలు నేర్పుతాయి" అని వివరించారు.'నాయకన్' (1987) లాంటి హిట్ తర్వాత కమల్ - మణిరత్నం కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రమిది. గ్యాంగ్‌స్టర్, యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలకపాత్రల్లో కనిపించనున్నారు. కమల్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా నాయకన్ కంటే బాగుంటుందని కమల్ హాసన్ పలు ఇంటర్వ్యూల్లో ధీమా వ్యక్తంచేశారు.

# జూన్ నుంచి ఉస్తాద్ బరిలోకి



కథానాయకుడు పవన్ కల్యాణ్ సినిమాల విషయంలో వేగం పెంచారు. చేతిలో ఉన్న చిత్రాల్ని పూర్తి చేయడమే లక్ష్యంగా చిత్రీకరణల్ని పరుగులు పెట్టిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పటికే 'హరి హర వీరమల్లు'ను పూర్తి చేసి 'ఓజీ' కోసం రంగంలో దిగిన ఆయన.. ఇప్పుడు 'ఉస్తాద్ భగత్ సింగ్'ను పునఃప్రారంభించేందుకు సమాయత్తమవుతున్నారు. ఇది జూన్ నుంచి కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకోనున్నట్లు చిత్ర బృందం హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం ప్రకటించింది. ఇది హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న సినిమా. అన్ని రకాల వాణిజ్య హంగులతో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబు కానుంది. ఇందులో శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా.. అశుతోష్ రాణా, నవాబ్ షా, అవినాశ్, గౌతమి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

# 'కాంతార చాప్టర్ 1' వాయిదా..? స్పందించిన టీమ్



కన్నడ నటుడు రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కాంతార చాప్టర్ 1' . 2022లో విడుదలై విజయాన్ని అందుకున్న 'కాంతార'కు ఇది ప్రీక్వెల్‌గా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ఈ సినిమా వాయిదా పడనుందంటూ కొన్నిరోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా వీటిపై చిత్రబృందం స్పందించింది. అనుకున్న సమయానికే ఈ సినిమాను విడుదల చేస్తామని వెల్లడించింది."మేము అనుకున్న ప్రకారమే షెడ్యూల్స్ పూర్తి చేస్తున్నాం. మా ప్రణాళికలకు తగినట్లే షూటింగ్ జరుగుతోంది. అక్టోబర్ 2న ఈ చిత్రం థియేటర్స్‌లో విడుదలవుతుంది. మమ్మల్ని నమ్మండి. వేచి ఉండడం ఎంత విలువైనదో మీకే అర్థమవుతుంది. ఈ సినిమాపై వస్తోన్న ఊహాగానాలకు దూరంగా ఉండండి. అలాగే అనధికారిక ప్రకటనలను షేర్ చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం" అని చిత్రబృందం ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. ఇప్పటికే ప్రకటించిన తేదీనే (అక్టోబరు 2) 'కాంతార 1' బాక్సాఫీసు ముందుకొస్తుందని మరోసారి స్పష్టం చేసింది.స్వీయ దర్శకత్వంలో రిషబ్‌శెట్టి హీరోగా నటించిన 'కాంతార' రూ. 16 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి, రూ. 400ం కోట్లు వసూళ్లు చేయడం విశేషం. తొలిభాగం కథ ఎక్కడి నుంచి ప్రారంభమైందో.. దానికి ముందు జరిగిన సంఘటనలను 'కాంతార 1'లో చూపించనున్నారు. పంజుర్లికి సంబంధించిన సన్నివేశాలు ప్రీక్వెల్‌లో ఎక్కువగా ఉండనున్నాయి. ముందుగా కన్నడలో విడుదలై హిట్‌గా నిలిచిన 'కాంతార' ఆ తర్వాత ఇతర భాషల్లో డబ్ అయిన సంగతి తెలిసిందే. 'కాంతార చాప్టర్ 1'ను ఒకేసారి అన్ని భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# పల్లెటూరి సెట్‌లో పెద్ది యాక్షన్



'పెద్ది'గా ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు రామ్‌చరణ్. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభించుకున్నట్లు చిత్ర బృందం గురువారం ప్రకటించింది. ఈ సందర్భంగా సెట్లో చరణ్, బుచ్చిబాబు, దివ్యేందు కలిసి దిగిన ఫొటోను నెట్టింట పంచుకున్నారు. ఈ చిత్ర కథాంశానికి తగ్గట్లుగా ప్రొడక్షన్ డిజైనర్ అవినాశ్ కొల్ల ఈ సినిమా కోసం ఓ పెద్ద పల్లెటూరి సెట్‌ను సిద్ధం చేశారు. అందులోనే ఇప్పుడు చరణ్‌పై భారీ యాక్షన్ సీక్వెన్స్‌తో పాటు కీలక సన్నివేశాల్ని చిత్రీకరించనున్నారు. ఇప్పటికే ఈ సినిమా 30శాతం చిత్రీకరణ పూర్తి చేసుకోగా..ఈ లాంగ్ షెడ్యూల్‌తో ఓ కీలక దశకు చేరుకోనుంది. ఇది వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది. ఈ సినిమాకి సంగీతం: ఏఆర్ రెహమాన్, కూర్పు: నవీన్ నూలి, ఛాయాగ్రహణం: ఆర్.రత్నవేలు.

# సినీ పరిశ్రమ ఐసీయూలో ఉంది.. ఎగ్జిబిటర్ల వివాదంపై స్పందించిన నిర్మాత ఎస్‌కేఎన్



కొన్ని రోజులుగా ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారిన సినిమా థియేటర్ల ఎగ్జిబిటర్ల వివాదంపై నిర్మాత శ్రీనివాస్ కుమార్ (ఎస్‌కేఎన్) స్పందించారు. 'ఘటికాచలం' సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో దీని గురించి మాట్లాడారు. ఈ వివాదంపై సినీ పెద్దలు ఆలోచించాలన్నారు. అలాగే మీడియా కూడా సినీ రంగానికి సహకరించాలని కోరారు. ఇండస్ట్రీ ఐసీయూలో ఉందన్నారు. ఇది యాంటీ బయాటిక్స్ ఇవ్వాల్సిన సమయమన్నారు."పర్సంటేజీల విధానంపై కాకుండా థియేటర్లలో ప్రేక్షకుల పర్సంటేజీ పెంచే విషయంపై సినీ పెద్దలు ఆలోచన చేయాలి. టికెట్ ధరలు, తినుబండారాలు, ఓటీటీల వల్ల ప్రేక్షకులు థియేటర్లకు దూరమవుతున్నారు. దీన్ని ఎలా పరిష్కరించాలో ఆలోచించాలి. మార్నింగ్ షోకు వచ్చే ఆడియన్స్ తగ్గిపోతున్నారు. ఈవెనింగ్ షో, వీకెండ్స్‌లలో ఆడియన్స్ బాగా వస్తున్నారు. దీన్ని దృష్టిలోపెట్టుకొని టికెట్ ధరల విషయంలో ఓ నిర్ణయం తీసుకోవాలి. మాములు రోజుల్లో టికెట్ ధరలు తగ్గించడమా.. లేదంటే వీకెండ్స్‌లో ధరలు పెంచడమా అనే దానిపై ఆలోచన చేయాలి. ఆడియన్స్ థియేటర్‌కు రావడానికి ఆసక్తి చూపడం లేదు. రెండు వారాల్లో ఎలాగూ ఓటీటీకి వస్తుంది కదా.. ఇంక థియేటర్‌కు ఎందుకు అని అనుకుంటున్నారు. ఇప్పుడు హిందీ, తమిళంలో ఉన్నట్లు కచ్చితంగా 8 వారాల తర్వాతే ఓటీటీకి వచ్చేలా ఏర్పాటుచేయాలి. ఇలా ఎన్నో విషయాలపై చర్చ జరగాలి" అని చెప్పారు. ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని అన్నారు. జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలుగు రాష్ట్రాల ఎగ్జిబిటర్లు తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. అద్దె ప్రాతిపదికన సినిమాల్ని ప్రదర్శిస్తుండడంతో తమకు ఆదాయం సరిపోవడం లేదని, మల్టీప్లెక్స్ తరహాలోనే వసూళ్లలో పర్సెంటేజీ విధానాన్ని అమలుచేయాలంటూ సింగిల్ థియేటర్ల యాజమాన్యాలు పట్టుబట్టాయి. మల్టీప్లెక్స్‌ల్లో పర్సెంటేజీల ప్రకారం ప్రదర్శనలు జరుగుతుండగా, తాము మాత్రం